క్లుప్తంగా

పాల పండ్లు భలే రుచి



కాశేశ్వరం: వేసవికాలంలోనే లభించే పాలపండ్లకు భలే గిరాకి ఉంటుంది. అలాగే బాగా రుచిగా ఉండడంతో జనం పండ్లు తినడానికి తెగ ఇష్టపడుతారు. దీంతో ఒక గ్లాస్‌కు రూ.30 తీసుకొని విక్రయిస్తున్నారు. కొంత మంది గిరిజన మహిళలు అడవి నుంచి సేకరించి గ్రామాల్లో విక్రయిస్తున్నారు. పండ్లలో పోషక విలువలు మెండుగా ఉండడంతో జనం తీసుకుంటున్నారు.

విచారణ చేపట్టాలి



వెంకటాపురం(కె): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎటపాక కన్నాయిగూడెం ఎంపీటీసీ బాలకృష్ణ మృతిపై సిటింగ్ జడ్జితో విచారణ చేపించాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని కొమరంభీమ్ కాలనీలో గోండ్వానా సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలకృష్ణను రాజకీయ పార్టీల కుట్రతోనే హత్య చేశారని ఆయన ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ ప్రజా ప్రతినిధులకు రక్షణ కరువైయ్యిందని అన్నారు. బాలకృష్ణ మృతికి కారకులను కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేగ గణేష్, పూనెం ప్రతాప్, కనితి వెంకటకృష్ణ తదితరులు ఉన్నారు.

నాలా ఆర్డర్లను రద్దు చేయాలి



గోవిందరావుపేట: మండలంలోని పస్రానాగారం, రాంపూర్, గోవిందరావుపేట గ్రామంలో గిరిజనేతరుల వ్యవసాయ భూముల నాలా ఆర్డర్లను రద్దు చేయాలని రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీకి గిరిజనాభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షుడు ముద్దబోయిన రవి శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. రాంపూర్‌లో గల ప్రభుత్వ నిషేధిత జాబితా భూములకు నాలా కన్వర్షన్ ఇస్తున్నారని అన్నారు. గోవిందరావుపేట గ్రా మంలో రియల్ ఎస్టేట్ దందా నడుస్తుందని, భూములను గిరిజనేతరులు భూ మాఫియా దందా ఇష్టానుసారంగా చేస్తున్నారని అన్నారు. తక్షణమే నాలా ఆర్డర్ లను ఎంక్వయిరీ జరిపించి రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు



టేకుమట్ల: బస్సులో తనిఖీ చేస్తున్న ఎస్సై గోగికారి ప్రసాద్



మహాముత్తారం: కారును తనిఖీ చేస్తున్న ఎస్సై మహేందర్‌కుమార్

టేకుమట్ల: ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఎస్సై గోగికారి ప్రసాద్ అన్నారు. శుక్రవారం టేకుమట్ల–గర్మిళ్లపల్లి ప్రధాన రోడ్డులో వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనాలను, వాహన పత్రాలను తనిఖీ చేశారు. అలాగే బ్రీత్ ఎనలైజర్‌తో వాహనదారులను పరీక్షించి పలువురికి జరిమానా విధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంది కావున ప్రతి ఒక్కరూ నిబంధనలకు లోబడి ఉండాలన్నారు. రూ.50వేల నగదు కంటే ఎక్కువ నగదును తీసుకెళ్తే ఆధారాలు ఉండాలని లేని పక్షంలో సీజ్ చేస్తామన్నారు. మద్యాన్ని అక్రమంగా తరలిస్తే కేసుల పాలవుతారని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలన్నారు. వాహనదారులు తప్పని సరిగా వాహన పత్రాలతో పాటు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదాల బారిన పడతారని, దాని వల్ల ఆర్థికంగా, శారీరకంగా నష్టపోవడంతో కుటుంబం తీవ్ర ఇబ్బందులు పడుతుందని అన్నారు. ఆయన వెంట కానిస్టేబుల్ మహేందర్, రాజేందర్, టీఎస్ఎస్పీ కానిస్టేబుళ్లు రమణ, రమేష్ ఉన్నారు.

వాహనాల తనిఖీ

మహాముత్తారం: మండలంలోని యామన్‌పల్లి, కొర్లకుంట, నిమ్మగూడెం, కోనంపేటకు వెళ్లే ప్రధాన రహదారుల్లో శుక్రవారం ఎస్సై మహేందర్ కుమార్ వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనపత్రాలను పరిశీలించి అనుమానితులను విచారించి వదిలేశారు. వాహనదారులు వాహన పత్రాలతో పాటు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ఎస్సై వెంట సీఆర్‌పీఎఫ్ సివిల్ పోలీసులు తదితరులు ఉన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం



హోమంలో పాల్గొన్న భక్తులు

మల్హర్: మండల కేంద్రం తాడిచర్లలో ఆంజనేయ శివ పంచాయతన ఆలయంలో గణపతి, పార్వతి, శివుడు, సూర్యభగవానుడు, విష్ణుమూర్తిల విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని ఆలయ కమిటీ నిర్వాహకులు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. గణపతి పూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, దీక్షా స్వీకారం, ఋత్విక్వర్ణనం, నవగ్రహ యోహిని, వాస్తు క్షేత్రపాలక బ్రహ్మాది మండల పూజలు, అగ్నిప్రతిష్ఠి, దేవతా హోమాలు, విగ్రహాజలాధి, వాసులు నిర్వహించారు. నేడు (శనివారం) గణపతి పూజ పుణ్యాహవాచనం, విగ్రహ పాలిభిషేకం, స్థాపిత దేవతా పూజలు, హోమాలు, విగ్రహ ధ్యానఫల, పుష్పశయ్యధివాసాలు నిర్వహించనున్నారు. మూడో రోజు(ఆదివారం) బ్రహ్మముహూర్తంలో లక్ష్మీనారయణ హోమం, గర్తన్యాసం, యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ, దృక్బలి, దిక్బలి, పూర్ణహూతి అనంతరం భక్తులు దర్శనం కల్పించనున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు అన్నదానం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. మూడు రోజుల పాటు సాగే కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

లొంగిపోతే పునరావాసం కల్పిస్తాం..

ఎస్ఎస్ తాడ్వాయి: లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసం కల్పిస్తామని పస్రా సీఐ శంకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని కాల్వపల్లి గ్రామంలోని మావోయిస్టు అగ్రనేత బడే చొక్కారావు అలియాస్ దామోదర్ తల్లి బతుకమ్మ, బంధువులను పస్రా సీఐ శంకర్, తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డిలు కలిసి పరామర్శించారు. దామోదర్ తల్లి ఆరోగ్య పరిస్థితులను ఆరా తీశారు. ఈ సందర్భంగా బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు. ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ జిల్లా పరిధిలో జరిగిన ఎన్‌కౌంటర్ పరిణామాల దృష్ట్యా సీఐ శంకర్ మాట్లాడుతూ అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు స్వచ్ఛందంగా లొంగిపోయి జనజీవన స్రవంతిలోకి రావాలని పిలుపునిచ్చారు. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వ పరంగా అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు, బంధువులకు ఆసరాగా ఉండవచ్చని సూచించారు. దామోదర్ తల్లి బతుకమ్మ కూడా తన కొడుకు అజ్ఞాతం వీడి జనంలోకి వచ్చి వృద్ధాప్యంలో తనకు తోడుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



దామోదర్ తల్లి బతుకమ్మతో మాట్లాడుతున్న సీఐ శంకర్

విద్యార్థుల ప్రతిభ

రేగొండ(కొత్తపల్లిగోరి): కొత్తపల్లిగోరి మండల కేంద్రంలోని చైతన్య భారతి పాఠశాల విద్యార్థులు శుక్రవారం విడుదలైన టీజీసెట్ 2024 ఫలితాలలో ప్రతిభ కనబరిచి 12 సీట్లు సాధించి సత్తా చాటారు. సీట్లు సాధించిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం తమ పాఠశాల నుంచి చాలా మంది విద్యార్థులు 5వ తరగతి ప్రవేశ పరీక్షల్లో సీట్లు పొందుతున్నారని తెలిపారు.

రంగయ్యపల్లిలో...

మండలంలోని రంగయ్యపల్లి ఎంపీపీఎస్ విద్యార్థులు శుక్రవారం విడుదలైన టీజీ సెట్ 2024 ఫలితాలలో నలుగురు విద్యార్థులు సీట్లు సాధించారని ప్రధానోపాధ్యాయురాలు వనేంద్రమని తెలిపారు. సీట్లు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయ బృందం అభినందించారు.

కేసు నమోదు



ఇసుక లారీతో ఎస్సై రమేష్

వాజేడు: అయ్యవారిపేట ఇసుక క్వారీ నుంచి అధిక లోడుతో వస్తున్న ఇసుక లారీని స్వాధీనం చేసుకుని డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు పేరూరు ఎస్సై రమేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం .. శుక్రవారం వాహనాల తనిఖీల్లో భాగంగా లారీలను తనిఖీ చేస్తుండగా అధిక లోడు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. మండల పరిధిలోని అయ్యవారి పేట క్వారీ నుంచి ఉండాల్సిన లోడు కంటే సుమారుగా నాలుగు, ఐదు టన్నుల ఇసుకను అధికంగా లోడ్ చేసుకుని వస్తున్నట్లు తెలిపారు. దీంతో లారీని పోలీస్‌స్టేషన్‌కు తరలించి డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ఏటూరునాగారం: గిరిజన సంక్షేమ శాఖ కళాశాల అనుబంధ హాస్టళ్లలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులకు రావలసిన 12 నెలల పెండింగ్ బకాయిలు చెల్లించి గిరిజన కార్మికుల ఆకలి బాధలు తీర్చాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలోని అధికారులకు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా రత్నం రాజేందర్ మాట్లాడుతూ.. పోస్టు మెట్రిక్ హాస్టళ్లలో ఔట్సోర్సింగ్ వర్కర్లు వేతనాలు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఆర్థిక శాఖలో పెండింగ్లో ఉన్న వేతనాల చెక్కును వెంటనే క్లియర్ చేయాలని కోరారు. 30 సంవత్సరాలుగా డైలీ వేజ్ వర్కర్లుగా పనిచేసిన వీరికి తెలియకుండానే 2017లో ఔట్సోర్సింగ్ ఏజెన్సీ జీఎంఎస్‌కు అప్పగించారని అన్నారు. గార్డ్స్ మేనేజ్‌మెంట్ సర్వీస్(జీఎంఎస్) ఏజెన్సీ కార్మికులకు రావలసిన పీఎఫ్ 2017 నుంచి 2021 వరకు జమ చేయకుండా కాజేశారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలో పనిచేస్తున్న కార్మికులను అవుట్సోర్సింగ్ నుంచి తగ్గించి డైలీ వెజ్ పద్ధతిలో యథావిధిగా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బడే సులోచన, పద్మ, పోషాలు, స్వరూప, సుశీల, తారాబాయి, శాంత, సరోజన, సుజాత తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రత్నం రాజేందర్

చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వాజేడు: ఎండలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో చలివేంద్రాన్ని బాటసారులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని గుమ్మడిదొడ్డి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా తహసీల్దార్ ప్రారంభించి మాట్లాడారు. వేసవి కాలంలో చలి వేంద్రం ఏర్పాటు చేసి ప్రజలకు, ప్రయాణికులకు తాగునీరు అందించడం గొప్ప విషయమన్నారు.



చలివేంద్రం ప్రారంభిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

రేగొండ: ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని పీఆర్టీయూ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుమపు కిరణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మడతపల్లి పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మహేందర్ రాజు, లింగాల పాఠశాలలో పని చేస్తున్న పట్టెం సమ్మయ్య, కనిపర్తి ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యారాలిగా పని చేస్తున్న సరోజన పదవి విరమణ సన్మాన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముగ్గురు గురువులు వారు పని చేసిన పాఠశాలలో విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దడానికి కృషి చేశారని కొనియాడారు. ఉపాధ్యాయ వృత్తిలో రాణించడమే కాకుండా పీఆర్టీయూ సంఘం ప్రాథమిక సభ్యులుగా సంఘ అభ్యున్నతికి కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వేల్పుల ప్రభాకర్, పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కామిడి సతీష్‌రెడ్డి, కుసుమ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి పాకాల శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సూదం సాంబమూర్తి, ప్రధానోపాధ్యాయులు సూరం లక్ష్మీ, గిరిగాని కృష్ణ, అనితా రెడ్డి, ఝాన్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగ విరమణ సన్మాన సభలో పాల్గొన్న ఉపాధ్యాయులు

చేరాలు సేవలు మరువలేనివి

వెంకటాపురం(ఎం): ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా 38 ఏళ్ల పనిచేసి ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరేవిధంగా కృషి చేసిన పీడీ సంగు చేరాలు సేవలు మరువలేనివని డీసీఈబీ (డిస్ట్రిక్ కామన్ ఎక్జామినేషన్ బోర్డ్) కార్యదర్శి విజయమ్మ కొనియాడారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పీడీ చేరాలు పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి విరమణ తప్పదని, సంపూర్ణ ఆరోగ్యంతో పదవి విరమణ పొందడం అదృష్టంగా భావించాలన్నారు. అనంతరం చేరాలును ఉపాధ్యాయులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు జనగాం బాబురావు, కోకిల శ్రీరంగం, చాగర్ల అయిలయ్య, నరెడ్ల శ్రీధర్, బలరాంరెడ్డి, మల్లయ్య, శరత్ రెడ్డి, లక్ష్మినారాయణ, సలేంద్రం, వేణు తదితరులు పాల్గొన్నారు.



చేరాలును సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో గురువులతో పూర్వ విద్యార్థులు

గోవిందరావుపేట: మండల పరిధిలోని చల్వాయి ఉన్నత పాఠశాలలో 1998–99 పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకుని 25 సంవత్సరాల తర్వాత ఒక చోట కలుసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువా, మెమెంటోలతో సన్మానించారు. నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గుండేటి సతీష్, కూరెల్లి శ్రీనివాస్, కొమిరిశెట్టి రమేష్, కోశాధికారి రామిడి ప్రసాద్, సునీల్, హరికృష్ణ, అనూష, దుర్గా, సుజాత, కవిత, శ్రీదేవి, శిరీష ఇతర మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

పలువురికి గాయాలు

కాటారం: రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలైన సంఘటన మండలంలోని బయ్యారం క్రాస్ సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భూపాలపల్లి నుంచి కాటారం వైపుగా వస్తున్న బొలేరో డ్రైవర్ అతివేగంగా వచ్చి ఎదురుగా వచ్చిన కారు, టాటామ్యాజిక్‌ను ఢీ కొట్టాడు. టాటా మ్యాజిక్ డ్రైవర్, కారులో ప్రయానిస్తున్న పలువురికి గాయాలయ్యాయి. కారు డ్రైవర్ వసీంఖాన్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL (PRINCIPAL DISTRICT JUDGE) AT MULUGU

M.V.O.P. No. 637 of 2022 (new)
Between : M.V.O.P. No. 976 of 2014 (old)
Banothu Babu, S/o. Lalu, Age: 28 Yrs, Occu: Nill, R/o. Kothuru Village, Mulugu Mdl & Dist. ... Petitioner
And
1) T. Sudhakar Benerjee,
2) The New India Assurance Co., Lte., rep., by its Divisional Manager, Warangal.
3) Gottimukkula Raji Reddy ... Respondents

PUBLIC NOTICE

It is hereby informed that the above named petitioner filed the M.V.O.P. against the Respondents who are the owner of the crime vehicle, insurer and driver of the crime vehicle, seeking the Hon'ble Court for grant of compensation amount from the respondents. But the respondent No. 3 who is the driver of the crime vehicle in above case who avoiding in receive of summons / notices from the Hon'ble Court. It is further informed that the above said M.V.O.P. is posted to 29-4-24 or the appearance of respondent No. 3 by name Gottimukkula Raji Reddy appearance at 10:30 AM before the said Hon'ble Court either in person or through an advocate to give answer to the claim, failing which the matter will be decide in your absence. Hence, you are summoned to appear before the Honorable Court on the above date and time.
Hence this public Notice.
//By order of the court //
Yours faithfully,
Sd/- BOLLY SARANGAPANI
Advocate
Mulugu, Cell: 9912234162

రోడ్లకు మరమ్మతులెప్పుడో?



గుమ్మడిదొడ్డి వద్ద దెబ్బతిన్న జాతీయ రహదారి



ఇసుక వాగు సమీపంలో..

- ప్రమాదకరంగా రహదారులు
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



ప్రగళ్లపల్లి వద్ద దెబ్బతిన్న వాజేడు, భద్రాచలం రోడ్డు

వాజేడు: మండలంలో రహదారులు తారు లేచిపోవడంతో ప్రమాదరకరంగా మారాయి. వాజేడు నుంచి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని భూపాలపట్నం వరకు ఉన్న 163 నంబర్ జాతీయ రహదారి పలు చోట్ల తారు లేచి పోవడంతో గుంతలమయంగా మారింది. తారు లేచి పోయిన చోట రహదారిని మరమ్మతులు చేయాలి కాని అలాంటి పనులు చేపట్టడం లేదు. దీంతో రెండు రాష్ట్రాల ప్రజలు వాహనాలను నడిపే సమయంలో ఇబ్బందులు పడుతున్నారు. తారు లేచిపోయి గుంతలు పడ్డ చోట మరమ్మతులను చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అదే విధంగా వాజేడు నుంచి భద్రాచలం వరకు ఉన్న డబుల్ రోడ్డు సైతం మరమ్మతులకు గురైంది. పలు చోట్ల తారు లేచి పోవడంతో పాటు గుంతలు పడింది. ఈ రహదారిని మరమ్మతులు చేయాలని ప్రజలు, పలు పార్టీలకు చెందిన నాయకులు కోరినా ఫలితం లేకుండా పోయింది. వాహనాదారులు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళన చెందుతున్నారు. రహదారులపై ఉన్న తారు లేచి పోయి ప్రమాదకరంగా మారినప్పటికీ అధికారులు పట్టించుకోక పోవడంతో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రహదారులు దెబ్బతిన్న విషయాన్ని కలెక్టర్ ఇలాత్రిపాఠి దృష్టికి తీసుకువెళ్లారు. ఇప్పటికైన మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.



చీకులపల్లి వద్ద పాడైన రహదారి

సభకు తరలిన నాయకులు

వెంకటాపురం(ఎం): మహబుబాబాద్‌లో నిర్వహించిన సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగసభకు మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు. కాంగ్రెస్ నాయకులు చెన్నోజు సుర్యనారాయణ, బైరెడ్డి భగవాన్‌రెడ్డి, మిల్కూరి అయిలయ్య, బండి శ్రీనివాస్, మార్క జయశంకర్, చెన్నోజు శ్రీనివాస్, చీకూర్తి రమేష్, మాడ ప్రకాశ్, మామిడిశెట్టి స్వామి, నల్లా కోటి, కొడారి చేరాలు ఉన్నారు.



సభకు వెళ్తున్న నాయకులు

అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

ములుగు రూరల్: అగ్ని ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక కేంద్ర అధికారి అబ్దుల్ రహీం అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా శుక్రవారం మండలంలోని ఇంచర్లలోని గిరిజన గురుకుల పాఠశాలలో అగ్ని ప్రమాదాల నివారణ చర్యలను వివరించారు. ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను విన్యాసాలుగా చేసి చూపారు. కార్యక్రమంలో సిబ్బంది నగేష్, మధుసూదన్, భార్గవ్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అబ్దుల్ రహీం